# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 67 | విశాఖపట్నం | 7-12-2025 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 67 | VISAKHAPATNAM | 7-12-2025 SUNDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


## గిరిజనులకు జీవనోపాధి
# మార్గాలు పెంచాలి: పవన్



**అమరావతి, పతాకం న్యూస్:** గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో శనివారం ఏపీ సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నేపథ్యంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్. గిరిజనులకు జీవనోపాధి మార్గాలపై పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరమని చెప్పుకొచ్చారు. ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి చెందుతుందని సూచించారు. యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించాలని సూచించారు పవన్ కల్యాణ్. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటలకు అను సంధానం ద్వారా మంచి ఫలితాలు రాబట్టాలని మార్గనిర్దేశం చేశారు. అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు. గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచాలని.. దానికి (తరువాయి 2వ పేజీలో)



## విశాఖలో మూడో వన్డేలో గెలుపు దిశగా
# టీమిండియా

### 271 పరుగుల టార్గెట్..
### ప్రస్తుతం టీమిండియా 222/1..
### జైస్వాల్ సెంచరీ.. రోహిత్ శర్మ 75

# టీటీడీపై జగన్ వ్యాఖ్యలు దుర్మార్గం : ఆనం



**అమరావతి, పతాకం న్యూస్:** పరకామణి చోరీ జగన్‌కు చిన్న అంశమైతే, తన దృష్టిలో పెద్ద దోపిడీ ఏంటో కూడా జగనే చెప్పాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. చిన్న వ్యవహారం అంటూ జగన్ టీటీడీని తక్కువ చేసి మాట్లాడి భక్తుల విశ్వాసాలతో ఆటలాడుకుంటు న్నాడని దుయ్యబట్టారు. రూ.70 వేలు దొంగతనం చేసిన వ్యక్తికి రాజీ కోసం రాసిన కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. జగన్ పాలనలో నిరంతర ప్రక్రియగా సాగిన పరకామణి చోరీలో ఒక రోజు సీసీ కెమెరాల్లో మాత్రమే ఆ దొంగ దొరికాడని మంత్రి ఆరోపించారు. పరకామణి చోరీ వ్యవస్థలో దొరికిన వాడు చిన్న రేణువు మాత్రమేనన్నారు. పాల చుక్క లేకుండా జగన్ పాలనలో తిరుమల ప్రసాదానికి నెయ్యి కనిపెట్టడం ప్రపంచానికే పెద్ద వింత అని మండిపడ్డారు. దొంగ చేతికి తాళాలు ఇస్తే ఏమవుతుందో జగన్ 5 ఏళ్ల పాలనలో ప్రజలు చూశారని అన్నారు. 5 ఏళ్ల మాఫియా సామ్రాజ్యాన్ని ప్రజలు ఇంకా మర్చిపోక ముందే టీటీడీపై జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు దుర్మార్గమని మంత్రి ఆనం దుయ్యబట్టారు. బంధు గణాన్ని అన్ని వ్యవస్థల్లోనూ పెట్టి దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. పవిత్రమైన స్వామివారి ప్రసాదం మొదలు అన్నింటా దగా చేశాడన్నారు. దొంగే దొంగా దొంగా అని పరిగెత్తినట్లుగా జగన్ వ్యవహారం ఉందని విమర్శించారు. మాఫియా సామ్రాజ్యానికి జగన్ అధినేత కాబట్టే వాస్తవాలు వినడని అన్నారు. జగన్ మాఫియా సామ్రాజ్యాన్ని కూటమి ప్రభుత్వం కట్టడి చేసి తీరుతుందని మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టును సాధారణ పౌరులకు
# చేరువ చేస్తా: సీజేఐ సూర్యకాంత్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** సుప్రీంకోర్టు సామాన్యులకు కూడా చెందినది అనే స్పష్టమైన, బలమైన సందేశాన్ని ఇవ్వాలని తాను భావి స్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. కామన్ మ్యాన్ దాఖలు చేసే పిటిషన్లకూ సుప్రీంకోర్టులో తగి నంత ప్రాధాన్యత, సమయం లభించి తీరాలన్నారు. సర్వోన్నత న్యాయ స్థానాన్ని సాధారణ పౌరులకు చేరువ చేస్తానని చెప్పారు. ఇందుకోసం సుప్రీంకోర్టులో విచారణ కోసం లిస్ట్ అయ్యే కేసుల జాబితాలో సామా న్యుల పిటిషన్లు, అప్పీళ్లకూ సముచిత ప్రాధాన్యం దక్కేలా చేయడంపై తాను ఫోకస్ పెడతానని ఆయన వెల్లడించారు.కోర్టు కేసుల పరిష్కారా నికి నిర్ణీత అంచనా గడువులను నిర్దేశించడం, ప్రతిపాదిత జాతీయ న్యాయ విధానానికి అనుగుణమైన రీతిలో పెండింగ్ కేసుల్లో శరవేగంగా తీర్పులు వచ్చేలా చేయడం తన ప్రాధాన్యతలు అని సీజేఐ స్పష్టం చేశారు.

## అడ్డగోలు ఛార్జీలు వసూలు చేస్తే
# చర్యలు తీసుకుంటాం
## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో... కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను ఇబ్బంది పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విమాన టికెట్ల ధరలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేటా ద్వారా నిశితంగా గమనిస్తామని, ఇందుకోసం ఎయిర్‌లైన్స్ మరియు ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం కొన్ని ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న కార్యాచరణ అంతరాయాలను ఆసరాగా చేసుకుని, మరికొన్ని విమానయాన సంస్థలు టికెట్ ధరలను అసాధారణంగా పెంచినట్లు వచ్చిన ఫిర్యాదులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులను ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకు తన నియంత్రణ అధికారాలను (తరువాయి 2వ పేజీలో)



## రాష్ట్ర ఎంపీలపై షర్మిల తీవ్ర ఆగ్రహం

2లో


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY / తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..

అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..

పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## ప్రైవేటు నిర్వాకం

గత నాలుగు రోజులుగా వందలాది ఇండిగో విమానాలు రద్దు కావడం లేదా తీవ్ర ఆలస్యంగా నడవడంవల్ల దేశమంతటా పలు విమానాశ్రయాల్లో వేలాదిమంది ప్రయాణీకులు నిలిచిపోయి తాము ముందుగా నిర్ణయించుకున్న కార్యకలాపాల్లో పాల్గొనలేక తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతుండడం బాధాకరం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చెయ్యకపోవడంతో వృద్ధులు, చిన్న పిల్లలు, రోగులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఇండిగో ఎయిర్‌లైన్స్ లాభాపేక్ష, పౌర విమానయాన నిబంధనల అమలుపట్ల ఆ సంస్థ నిర్లక్ష్యమే ఈ ఉత్పాతానికి కారణమని తెలిశాక ఎవరికైనా పట్టరాని కోపం కలగక మానదు. మోడీ నాయకత్వానగల కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద పౌర విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను టాటాకు అప్పగించేసింది. దీంతో ఇండిగో విమానాలు ఆగడంతో ప్రయాణీకులకు ఏదో ఒక ప్రైవేటు సంస్థే గతయింది. సరిగ్గా ఈ పరిస్థితిని ఉపయోగించుకొని వారు విమాన చార్జీలను దాదాపు పది రెట్లు పెంచేశారు. శుక్రవారం ఢిల్లీ నుండి ముంబాయికి చార్జీ 51 వేల రూపాయలు, అదే ముంబాయి నుండి ఢిల్లీ వెళ్లడానికి రూ.48 వేలు వసూలు చేశారు (సాధారణ కనిష్ట చార్జీ ఐదు నుండి ఆరు వేల మధ్య ఉంటుంది). అయినా కేంద్ర ప్రభుత్వం చేష్టలుడిగి కూర్చుంది. ఏదో కారణంతో సమ్మె లేదా బంద్ వంటివి జరిగితే ఆటోవాలా లేదా ట్యాక్సీ డ్రైవర్ కొద్దిగా కిరాయి పెంచి అడిగితే పోలీసులు, ఆర్‌టిఓలు వీరంగం వేయడం మనమెరిగిందే! కానీ బడా విమానయాన సంస్థలు పట్లిగ్గా దోచేసినా అదుపు చేయవలసిన కేంద్ర ప్రభుత్వం కిమ్మనదు. ఇదీ బడా కార్పొరేట్ల పవర్! వారి మధ్యనున్న బంధానికి నిదర్శనం. 'పైలట్ల కొరతతో పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయి' అని అందరూ అంటారు. కాని ఆ కొరత ఎందుకు ఏర్పడింది అని పరిశీలిస్తే అసలు కారణాలు తెలుస్తాయి. విమానాలకు, విమానాశ్రయాలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్లు, పైలట్లు, కేబిన్ సిబ్బంది ఏవిధంగా ఉండాలి, ఆయా వ్యవస్థలను ఎలా నిర్వహించాలి అన్న విషయాలన్నింటిపై అంతర్జాతీయ ప్రమాణాలున్నాయి. మన దేశంలో వాటిని నిర్ణయించి, అమలు పర్యవేక్షించేది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ). సురక్షిత విమాన ప్రయాణం, ప్రయాణీకుల ప్రాణాలకు భద్రత కల్పించడమే ఆయా నిబంధనల పరమ లక్ష్యం. పైలట్లు ఎంత సమయం విమానం నడపొచ్చు, ఎంత కాలం విశ్రాంతి తీసుకోవాలి, నైట్ డ్యూటీ తదితర అంశాలన్నిటితో ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) నిబంధనలు డిజిసిఎ రూపొందిస్తుంది. సవరించిన ఆ నిబంధనలను 2024లో ప్రకటించి 2025 నవంబర్ 1 నుండి అమలు చేయాలని గడువు విధించింది. అలా అమలు చేయాలంటే పైలట్లు, కేబిన్ సిబ్బందిని అదనంగా నియమించాలి. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా గొప్పలు చెబుతున్న ఇండిగో ఆ పని చేయకుండా ఉన్న సిబ్బందితోనే పని కానివ్వాలని భావించింది. లేదా డిజిసిఎ నిబంధనల సడలింపునకు ప్రయత్నాలు సాగించి వుంటుంది. అవి ఫలించక తాజా సంక్షోభం నెలకొంది. ఇప్పుడైనా జరిగిందేమిటో చెప్పకుండా కేబిన్ సిబ్బంది హాజరు కాకపోవడంతో బుధవారం పరిస్థితి మరింత తీవ్రమైనట్లు ఇండిగో ఒక ప్రకటనలో తెలపడం తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నమే! కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ముంబాయి-మాల్దీవుల సర్వీస్‌తో సహా అనేక విమానాలు ఆలస్యమయ్యాయని పేర్కొనడం అమానుషం. మరోవైపు పైలట్లను సిక్ లీవ్‌ల నుండి త్వరగా విధుల్లోకి చేరాలని, ఇతరులను వారి ప్రివిలేజ్ లీవ్‌లను వదులుకోవాలని ఇండిగో గత కొన్ని వారాలుగా సిబ్బందిపై ఒత్తిడి తేవడం దారుణం. పరిస్థితి తీవ్రమయ్యాక శుక్రవారంనాడు ఇండిగో యాజమాన్యం వాస్తవాలను బహిరంగంగా ఒప్పుకొంది. ఈ నెల 8 నుండి నిర్వహించగలిగిన విమాన సర్వీసులనే నడుపుతామనీ యథాతథ పరిస్థితి 2026 ఫిబ్రవరి 10 నాటికి తీసుకురాగలమని డిజిసిఎ కు తెలిపింది. వేలాది మంది ప్రయాణీకులు కష్టాలు పడితేనేతప్ప నిజాలు బయటకు రాలేదు. ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలంటూ ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలును డిజిసిఎ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మొత్తం ప్రహసనంలో అష్ట కష్టాలు పడడం ప్రయాణీకుల వంతు కాగా ఈ దుస్థితికి కారణమైన ఇండిగో పెద్దగా కోల్పోయినదేమీ లేదు. మరోవైపు ప్రైవేటు ఎయిర్‌లైన్స్ చార్జీలు పెంచి సొమ్ము లూటీ చేశాయి. కనుక పబ్లిక్‌కు కష్టనష్టాలు, ప్రైవేటుకు లాభాల పంట. ఇదీ నేటి భారత్ రీతి. ప్రజలారా బహుపరాక్!

## రెండు విమానాలకు బాంబు బెదిరింపులు..



**హైదరాబాద్, పతాకం న్యూస్:** శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వస్తున్న విమానాలకు బాంబు బెదిరింపులు ఆగటం లేదు. తాజాగా శనివారం ఉదయం మరో రెండు విమానాల్లో బాంబు ఉందంటూ ఆగంతకులు శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సిబ్బందికి మెయిల్ పంపారు. అందులో కువైట్-హైదరాబాద్ ఫ్లైట్, బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం ఉన్నాయి. దీంతో సెక్యూరిటీ సిబ్బంది సలహా మేరకు కువైట్-హైదరాబాద్ విమానాన్ని పైలట్లు హుటాహుటిన మస్కట్‌కు మళ్లించారు. ఇక బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం రన్‌వేపై సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం విమానంలో సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది బాంబ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన ప్రతి బ్యాగేజీనూ చెక్ చేస్తున్నారు.

## పాలకొల్లులో మంత్రి నిమ్మల రక్తదానం



**పాలకొల్లు, పతాకం న్యూస్:** డా.అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు రక్త దానం చేశారు. ముందుగా ఆయన పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డా అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో ధర్మారావు ఫౌండేషన్ తరపున 107వ రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో మంత్రి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం, సిద్ధాంతాలు నేటికీ ప్రపంచ వ్యాప్తంగా అమలు అవుతున్నాయంటే ఆయన ముందు చూపు ఎంత గొప్పదో అన్నారు. ఇంకా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నేతలు ఉన్నమట్ల కబర్ది, యర్రంశెట్టి పద్మారావు, జివి, పెచ్చెట్టి బాబు,దాసరి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదు: నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

(మొదటిపేజీ తరువాయి)

## మార్గాలు పెంచాలి: పవన్

తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు.

## చర్యలు తీసుకుంటాం

ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, ప్రభావితమైన అన్ని మార్గాల్లో విమాన ఛార్జీలు న్యాయబద్ధంగా, సహేతుకంగా ఉండేలా చూడటానికి కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు అన్ని విమానయాన సంస్థలకు అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. టికెట్ ధరలపై ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట పరిమితులను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. పరిస్థితి పూర్తిగా చక్కబడేంత వరకు ఈ ధరల నియంత్రణ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్కెట్‌లో ధరల క్రమశిక్షణను కాపాడటం, కష్టాల్లో ఉన్న ప్రయాణికులను దోపిడీ నుంచి రక్షించడం ఈ నిర్ణయం యొక్క ముఖ్య ఉద్దేశం. అత్యవసరంగా ప్రయాణించాల్సిన వృద్ధులు, విద్యార్థులు, రోగులు వంటి వారు ఈ సమయంలో అధిక ఛార్జీల కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వివరించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రయాణికులకు భారీ ఊరట లభించనుంది.

## రాష్ట్ర ఎంపీలపై షర్మిల తీవ్ర ఆగ్రహం



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు. షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు. విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే, ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళులు



**గాజువాక, పతాకం న్యూస్:** పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం వారి చిత్రపటానికి పూలమాలలను వేసి ఘనంగా నివాళులర్పించిన గాజువాక టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా, భారతదేశ మొదటి కేంద్ర న్యాయశాఖ మాత్యులుగా, ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్తగా అంటరాని తనము, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసి నేటి నాయకులు, యువతకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో 71 వ వార్డు వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు , గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కాశి జాన్ రమేష్, గాజువాక నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డి వెంకట సత్యారావు, 65 వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, విల్లూరి శివప్రసాద్, సిహెచ్ పోలారావు, పితాని శ్రీనివాసరావు సంపంగి శ్రీధర్, కోరుకొండ పద్మ గంతకోరు సత్యవతి, మాడిస వెంకట్రావు, ముద్రగడ శ్వేతా కుమారి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం పారిశ్రామిక హబ్‌గా రూపుదిద్దుకుంటోంది: స్పీకర్ అయ్యన్న



- 150 ఎకరాల్లో భారీ పరిశ్రమ, యువతకు భారీ ఉద్యోగావకాశాలు
- నర్సీపట్నంలో డోజ్కో ప్రతినిధులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష

**నర్సీపట్నం, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా పారిశ్రామిక రంగం కొత్త హంగులను అందుకోబోతోందని, ముఖ్యంగా మాకవరపాలెం పరిశ్రమల కేంద్రంగా అవతరించబోతోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నాడు నర్సీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ప్రముఖ డోజ్కో కంపెనీ డైరెక్టర్లు ఆర్.కె. బంగూరు, ఎన్.జి. బంగూరు స్పీకర్ అయ్యన్నని మర్యాదపూర్వకంగా కలిసి ప్రాజెక్టు రూపకల్పనపై చర్చించారు. తాజాగా భారీ ఎర్త్‌మూవింగ్ పరికరాలు మరియు విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు డోజ్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనిలో భాగంగా మాకవరపాలెం వద్ద 150 ఎకరాల్లో రూ.1234 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు కానుంది. ఇప్పటికే 100 ఎకరాలకు జీవో జారీ కాగా, మిగిలిన 50 ఎకరాలకు అనుమతులు త్వరలోనే రానున్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్టు అమలులో కీలక భూమిక పోషించి, స్థలం కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి డోజ్కో డైరెక్టర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "మాకవరపాలెం ప్రాంతానికి భారీ పరిశ్రమ రానుండటం స్థానిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు అందుతుంది" అన్నారు. కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోజ్కో జీఎం ఎం. చంద్రశేఖర్, ఆర్డీవో వి.వి. రమణ, తహసిల్దార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం రైల్వే స్టేషన్ లో అమృత్ భారత్ పనులను పరిశీలించిన రైల్వే జీఎం



**సింహాచలం, పతాకం న్యూస్:** అమృత్ భారత్ పథకంలో భాగంగా సింహాచలం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫక్వాల్ శనివారం సింహాచలం చేరుకున్నారు. ఈ సందర్భంగా దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా విశాఖపట్నం- సికింద్రాబాద్ వందే భారత్ రైలును దువ్వాడ స్టేషన్ లో హాల్ట్ ఇవ్వాలని, దువ్వాడ రైల్వే స్టేషన్ లో రెండు నిమిషాల హాల్టుకు బదులుగా ఐదు నిమిషాలు హాల్ట్ కేటాయించాలని, స్టేషన్లో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి మెట్ల మార్గంతో పాటు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, బెరహంపూర్ -పూరి శ్రీకాకుళం మీదుగా నరసాపురం వయా దువ్వాడ ట్రైన్ ఏర్పాటు చేయాలని సమత ఎక్స్ప్రెస్ ను నర్సాపూర్ కు కొనసాగించాలని సింహాచలం రైల్వే స్టేషన్ మరింతగా అభివృద్ధి చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో కె ఈశ్వర్, వి జాషువా, బి. కామేశ్వరరావు విజయకుమార్, సింహాచలం రైల్వే ఆక్టివిస్ట్ వెంకట్ పాల్గొన్నారు. రైల్వే అధికారులు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహరా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పవన్ కుమార్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ నవీన్ రాజు, కమర్షియల్ ఇన్స్పెక్టర్లు రవి కిరణ్, గణేష్, ఇన్స్పెక్షన్ ఆఫ్ వర్క్స్ లక్ష్మీనారాయణ, సింహాచలం ఆర్పిఎఫ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన మర్రి చెట్టును తొలగించండి



**కె.కోటపాడు, పతాకం న్యూస్ :** ప్రమాదం జరగక ముందే ఎండిన మర్రి చెట్టును తొలిగించాలి అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామం ఆంజనేయస్వామి గుడి ప్రక్కన ఉన్న బస్టాప్ వద్ద భారీ మర్రిచెట్టు ఇటీవల కాలంలో పూర్తిగా ఎండిపోయి కూలుటకు సిద్ధంగా ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న భారీ వృక్షము ఎంతోమందికి నీడను ఇస్తుంది. గ్రామ ప్రజలు చోడవరం, అనకాపల్లి, కె.కోటపాడు ఇతర గ్రామాలకు ప్రయాణం వెళ్లాలంటే ఆ చెట్టే నీడ. బస్సులు ఆటోలు వచ్చేవరకు ఆచెట్టు కింద స్వేద తీర్చుకునేవారు. గ్రామస్తులు ఆ చెట్టు నీడన కాయగూరలు, పండ్లు మొదలగు వ్యాపారాలు సాగించేవారు. ఆ చెట్టుకు ఒక పక్కన పాన్ షాప్, నివాసం, ఓ కుటుంబం నివాసం ఉంటుంది. ఈ చెట్టు ఎప్పటి నుంచి ఉంది అని, ఈ తరం వారికి అసలు ఎవరికీ తెలియదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇంతటి చరిత్ర ఉన్న ఈ మర్రిచెట్టు ఎండిపోయి పడిపోవుటకు సిద్ధంగా ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం తెలియని ప్రయాణకులు మునుపటి లాగే చెట్టు కింద నిలబడుచున్నారు. ఎప్పుడు ఏ కొమ్మ ఇరిగి కిందన పడతాదో అని ఆ చెట్టు వైపు చూసినవారు ఆందోళన చెంది, భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆఎండిన చెట్టును ప్రమాధాలు జరగకముందే తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లోయర్ సీలేరులో మరో 2 యూనిట్లు



**సీలేరు, పతాకం న్యూస్:** ఏపీ జెన్కో హైడల్ సామర్థ్యం మరో 230 మెగావాట్లు పెరగనుంది. ఏపీ-ఒడిశా సరిహద్దులోని లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టులో ఒక్కోటి 115 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లు శరవేగంగా సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ 115 మెగావాట్ల సామర్థ్యంతో 4 యూనిట్లు ఉన్నాయి. అదనపు యూనిట్ల నిర్మాణానికి సంబం?ధించిన సివిల్ పనులు దాదాపు పూర్తయ్యాయని, టర్బయిన్లు, ఇతర పరికరాలను ఏర్పాటు చేసేందుకు బీహెచ్ఈఎల్ సిద్ధమవుతోందని జెన్కో అధికారులు తెలిపారు. వచ్చే మార్చి నాటికి 5వ, మే నాటికి 6వ యూనిట్ అందుబాటులోకి వస్తాయని చెప్పారు. దీంతో పవర్ ప్రాజెక్టు సామర్థ్యం 690 మెగావాట్లకు చేరుకుంటుంది. రోజుకు సగటున 5 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. శ్రీశైలం కుడికాల్వ పవర్ ప్రాజెక్టు సామర్థ్యం 770 మెగావాట్లు. రాష్ట్రంలో శ్రీశైలం తర్వాత లోయర్ సీలేరు రెండో అతిపెద్ద హైడల్ ప్రాజెక్టుగా నిలవనుంది.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘననివాళి



**దేవరాపల్లి, పతాకం న్యూస్:** దేవరాపల్లి మండల పరిధిలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను ఆధ్వర్యంలో దేవరాపల్లి నాలుగు రోడ్ల సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ మాడుగుల నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత గొప్ప సంఘ సంస్కర్త, న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త మరియు రాజకీయ నాయకుడు, దళిత ప్రజల హక్కుల కోసం కాకుండా వెనకబడిన వర్గాల కోసం పోరాడి భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యవర్గ సభ్యుడు వరదపురెడ్డి లలితా నాయుడు మాట్లాడుతూ భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పనిచేశారని ఆయన బౌద్ధమతంలోకి మారి దళిత బౌద్ధ ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించారని అన్నారు. జిల్లా వైయస్సార్సీపీ ఆర్టిఐ వింగ్ అధ్యక్షుడు కె.వి రమణ మాట్లాడుతూ అంబేద్కర్ తన మాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపారని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చింది ఒక అంబేద్కర్ అనే చెప్పాలి, ఓటుని సక్రమంగా ఉపయోగించి రాజులవుతారో, ఓటు అమ్ముకొని బానిసలు అవుతారో నిర?యం మీదేనని. అలాగే నోరులేని మేకలను బలిస్తారు కానీ, సింహాన్ని బలి ఇవ్వరు కదా అందుకే సింహంలా జీవించండి అని ఇలాంటి మాటలతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారని కెవి రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు గంగవంశం సంతోష్, మాడుగుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ వి అధ్యక్షుడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## తాజంగి జలాశయంలో బోటు షికారు ప్రారంభం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** మండలంలో లంబసింగికి సమీపంలో వున్న తాజంగి జలాశయంలో బోటు షికారు అందుబాటులోకి వచ్చింది. పర్యాటక వికాస్ నూతనంగా సమకూర్చిన ఆరు బోట్లను స్థానిక సర్పంచ్ మహేశ్వరి ప్రారంభించారు. లంబసింగిని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడంతో 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఐటీడీఏ సహకారంతో జలాశయం వద్ద సాహస క్రీడలను ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణ బాధ్యతను స్థానిక నిరుద్యోగ యువత ఏర్పాటు చేసుకున్న 'పర్యాటక వికాస్ కమిటీ'కి అప్పగించింది. తొలుత జలాశయంలో పర్యాటకులకు జిప్‌లైన్, ట్రంపోలిన్, ఆర్చరీని అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం ఐటీడీఏ నాలుగు బోట్లు సమకూర్చడంతో బోటుషికారు అందుబాటులోకి వచ్చింది. అయితే ఏడాది క్రితం రెండు బోట్లు పూర్తిగా పాడైపోయాయి. ఐటీడీఏ సూచనలతో పర్యాటక వికాస్ పొదుపు నగదుతో ఆరు కొత్త బోట్లను కొనుగోలు చేసి, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం జలాశయం వద్ద ఎనిమిది బోట్లు ఉన్నాయి. బోటు షికారుకు ఒక్కొక్కరికి రూ.100 టికెట్ ధరగా పర్యాటక వికాస్ నిర్ణయించింది. తాజంగి జలాశయంలో సాహస క్రీడలతోపాటు బోటు షికారు పునఃప్రారంభం కావడంతో పర్యాటకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక వికాస్ చైర్మన్ శెట్టి శంకరరావు, సభ్యులు పెనుమాల మురళీకృష్ణ, సిరగం నారాయణరావు, మాజీ సర్పంచ్‌లు పెనుమల కాంతమ్మ, దత్తుని రామస్వామి, స్థానిక నేతలు కోరాబు అంగదరావు, బోనంగి బాలయ్య పడాల్, బి.నూకరాజు, పురుషోత్తం, ఆండ్రాబు లక్ష్మణ్, పాంగి రాము, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో 'అమృత మహిళా క్యాంటీన్' ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'అమృత మహిళా క్యాంటీన్'ను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు ఆయన సతీమణి పద్మావతి చేతుల మీదుగా ప్రారంభించారు. కేఎల్‌పురం గ్రామానికి చెందిన ఓం సాయి డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు పైల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్ ఏర్పాటైంది. ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు అటెండర్లు ఎదుర్కొంటున్న ఆహార సమస్యను దృష్టిలో ఉంచుకొని సుమారు 7.5 లక్షల వ్యయంతో ప్రభుత్వం, స్త్రీనిధి, డీఆర్డీఏ సహకారంతో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు స్పీకర్ తెలిపారు. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఉందని చెప్పారు. జీసీసీ ఉత్పత్తులను విక్రయించే అవకాశం కల్పించి గిరిజన రైతుల ఆదాయానికి తోడ్పడతామని, అలాగే అరకు కాఫీ కౌంటర్లు రద్దీ ప్రదేశాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి దిశగా రూ.3.5 కోట్లతో 30 పడకల బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్మాణం చేపడుతున్నామని, అదేనుగా రోగులు, అటెండర్లు, డాక్టర్లకు వేర్వేరు అంతస్తులుగా ఉంటాయని వివరించారు. విద్యుత్ వ్యయం తగ్గించేందుకు సీఎస్ఆర్ నిధుల కింద రూ.67 లక్షలతో ఆసుపత్రి నూతన భవనంపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓపీ వద్ద రద్దీ తగ్గించడానికి ప్రస్తుతం ఉన్న 6 కౌంటర్లకు అదనంగా మరో 6 కౌంటర్లు ఏర్పాటు చేసి మొత్తం 12 కౌంటర్లు పనిచేయనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


## ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన ఎంపీడీవో




**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల మండలం వీరవరం పంచాయతీ దబ్బపాలెం గ్రామం లో ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడివో ఎవివి కుమార్ పరిశీలించి ఉపాధి శ్రామికులతో రోజుకు రూ.307/బి రావటానికి అవసరమైన కొలతలు ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తెలియచేయటం జరిగిందని ,అసంగిటిత శ్రామికులకు 5సం//లకు 110/బి చెల్లించి బీమా చేసుకోవాలని , ప్రతీ రైతు కంపోస్టు పిట్స్ తవ్వుకోవాలని, ఆర్టికల్చర్ రైతులకు వాచ్ అండ్ వార్డ్ ఇవ్వాలని , ప్రతీ కుటుంబానికి 100 రోజులుపూర్తి చేసుకోవాలని అంశాలపై ఫీల్డ్ అసిస్టెంట్ తెలియచేయడమైనది ఆధార్ సీడింగ్ చేసుకోనివారు చేయించుకోవాలని . ప్రతీ గ్రామం లో తప్పని సరిగా పనులు కల్పించాలనీ, ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించడమైనదని ఎంపీడీవో తెలిపారు.

## 11నుంచి బీజేపీ ఆధ్వర్యంలో బస్సుయాత్ర

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర' కు సంబం ధించిన లోగో, పోస్టర్ మరియు పాంప్లెట్‌లను కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీ.యన్. మాధవ్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




నేతలు మాట్లాడుతూ, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాల ప్రయోజనాలను విస్తృతంగా చేరవేయడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని అన్నారు. కాగా, ఈ బస్సు యాత్ర ఈ నెల 11వ తేదీన ధర్మవరం నుండి ఘనంగా ప్రారంభమై, రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటించి, ప్రజలతో నేరుగా మమేకమవుతుందని , యాత్ర చివరి దశగా 2025 డిసెంబర్ 25న అమరావతిలో ఘనంగా నిర్వహించనున్న ముగింపు సభతో కార్యక్రమం ముగియనుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మీడియా కో ఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఈ యాత్రలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పీవీయన్ మాధవ్ పిలుపునిచ్చారని ఆ ప్రకటన లో వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

## చైతన్య మహిళా కళాశాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

**పెదగంట్యాడ, పతాకం న్యూస్:** చైతన్య మహిళా కళాశాల , చైతన్య నగర్ ఎన్ఎస్సి ఎన్ఎస్సి, గ్రేడ్ -2 వారి ఆధ్వర్యములో మెడికవర్ విశాఖ పట్నం వారి సహకారముతో శనివారం 75వ నడుపూరు ఉన్నత పాఠశాల లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే వారు అభినందనీయులు అని యువతలో సేవా భావం పెంపొందించే ఉద్దేశముతో ఈ కార్యక్రమం నిర్వహించిన చైతన్య మహిళా కళాశాల యాజమాన్యానికి,సిబ్బందికి అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా కళాశాల ,మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది, స్థానిక నాయకులు బస అప్పల రెడ్డి, గొందేసి అప్పారావు,కాకినాడ అప్పల రాజు,దుర్గారావు,దొమ్మేటి సోము నాయుడు,శ్రీముసిరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

# మూన్నాళ్ల ముచ్చటగా కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ నిర్మాణం



**పాడేరు, పతాకం న్యూస్:** పాడేరు సమగ్ర గిరిజాభ్యుద్ధి సంస్థ (ఐటీడీఏ) అధికారులు మండల కేంద్రంలో చేపట్టిన కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ నిర్మాణం మూన్నాళ్ల ముచ్చటగా మిగిలింది. నాలుగేళ్ల నుంచి అసంపూర్తిగా వుండడంతో కాఫీ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గిరిజన రైతులు పండించే కాఫీ పండ్ల నుంచి నాణ్యమైన పార్చిమెంట్ ఉత్పత్తి చేసేందుకు చింతపల్లి కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ తరహాలో రూ.1.3 కోట్ల ట్రైకార్ నిధులతో గూడెంకొత్తవీధిలో కూడా నిర్మించేందుకు ఐటీడీఏ అధికారులు 2021వ సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభించారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి కాఫీ రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని అప్పట్లో అధికారులు ప్రకటించారు. అయితే అప్పటి వైసీపీ ప్రభుత్వం తొలి విడత బిల్లు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. అప్పటి నుంచి ఎటువంటి కదలికలేదు. ఎకో పల్పింగ్ కోసం రూ.20 లక్షలతో కొనుగోలు చేసిన యంత్రాలు నిరుపయోగంగా పడివున్నాయి. ఆరు బయట వుంచడంతో వర్షాలకు, మంచుకు తుప్పు పడుతున్నాయి. ఎకో పల్పింగ్ యూనిట్‌కి విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి ఈపీడీసీఎల్‌కు సుమారు రూ.8 లక్షలు చెల్లించాలి. ఈ నిధులను సైతం అప్పటి ప్రభుత్వం విడుదల చేయలేదు. కాఫీ పార్చిమెంట్‌కు ఎకో పల్పింగ్ యూనిట్ అందుబాటులోకి రాకపోవడంతో రైతులు చెర్రీగానే ఉత్పత్తి చేస్తున్నారు. దీనివల్ల తక్కువ ధర లభించి, ఆదాయాన్ని కోల్పోతున్నారు. ఇక్కడ ఎకో పల్పింగ్ యూనిట్ అందుబాటులోకి రాకపోవడం వల్ల మండలానికి చెందిన రైతులు కాఫీ పండ్లను చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌కి తీసుకెళ్లాల్సి వస్తున్నది. దీనివల్ల రవాణా ఖర్చుల భారం పడుతున్నది. జిల్లాలో అత్యధికంగా కాఫీ తోటలు గూడెంకొత్తవీధి మండలంలోనే వున్నాయి. ఇక్కడ మొత్తం 42 వేల ఎకరాల్లో కాఫీ తోటలు వున్నాయి. ఏటా 4,200 టన్నుల క్లీన్ కాఫీని ఉత్పత్తి చేస్తున్నారు. మండల కేంద్రంలో ఎకో పల్పింగ్ యూనిట్ అందుబాటులోకి వస్తే కాఫీ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తోటల నుంచి సేకరించిన పండ్లను వెంటనే ఎకో పల్పింగ్ యూనిట్‌కి తరలించే అవకాశం వుంటుంది. రైతులు చెర్రీగా కాకుండా, పార్చిమెంట్‌గా విక్రయించుకుని గరిష్ఠ ధర పొందే వీలుంటుంది. ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు స్పందించి కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ నిర్మాణాన్ని పూర్తి చేయించి, అందుబాటులోకి తీసుకురావాలని గిరిజన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేటి రాత్రి 8 గంటల్లోగా ప్రయాణికులందరికీ రిఫండ్‌లు చెల్లించాలి: ఇండిగోకు కేంద్రం డెడ్‌లైన్




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** విమానాల రద్దుతో ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు కేంద్ర ప్రభుత్వం గట్టి హెచ్చరికలు జారీ చేసింది. వరుసగా ఐదో రోజు కూడా ఇండిగో విమాన సర్వీసులకు అంతరాయం కలగడంతో, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ శనివారం కీలక ఆదేశాలు ఇచ్చింది. డిసెంబర్ 7 రాత్రి 8 గంటలలోపు పెండింగ్‌లో ఉన్న ప్రయాణికుల రిఫండ్‌లన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. విమానాల రద్దు కారణంగా శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 405 డొమెస్టిక్ విమానాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేంద్రం, రద్దయిన విమానాల ప్రయాణికుల నుంచి రీషెడ్యూలింగ్ కోసం ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయవద్దని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. రిఫండ్‌ల జారీలో జాప్యం చేసినా లేదా నిబంధనలు ఉల్లంఘించినా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. అంతేకాకుండా, ప్రయాణికులకు దూరమైన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి, వారి నివాసానికి లేదా వారు కోరుకున్న చిరునామాకు చేర్చాలని ఆదేశించింది. ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి, రిఫండ్‌ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ కేంద్రాలు బాధితులైన ప్రయాణికులను స్వయంగా సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేదా రిఫండ్‌లు అందేలా చూడాలని తెలిపింది. పరిస్థితి చక్కబడే వరకు ఆటోమేటిక్ రిఫండ్ వ్యవస్థను కొనసాగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వృద్ధులు, దివ్యాంగులు, విద్యార్థులు, అత్యవసర ప్రయాణాలు చేసేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీలైనంత త్వరగా విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని తెలిపింది.

# ఇద్దరు పిల్లలకు విద్యకు దారి చూపిస్తూ ఆర్థిక సహాయం

**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామానికి చెందిన ఇద్దరు తోటకూర నిత్య, కృష్ణ పిల్లలు తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా వుండడం వల్ల విద్యకు దూరంగా ఉండటం జరుగుతుంది. వీరిని నా మిత్రుడు వంటాకుల శేఖర్ గారు




గుర్తించి ఇదే గ్రామానికి చెందిన సబ్బవరపు లక్ష్మీ నారాయణ (పోలీస్) అనిమిరెడ్డి రమణ (వార్డు కార్యదర్శి) దృష్టికి తీసుకు రావటంతో వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తన సొంత నిధులతో ఇద్దరి విద్యార్థులకు గ్రామ పెద్దల సమక్షంలో స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ మరియు ఖర్చులు నిమిత్తం 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలందరూ కూడా సరస్వతి నీడలో ఉండాలి అని పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చంపేట ఎంపీపీ స్కూల్ యాజ మాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయటం జరిగింది.

# బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివి



**గాజువాక, పతాకం న్యూస్:** భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివి అని వర్ధంతి వేడుకలలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్) అన్నారు.గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి పాత వడ్లపూడి, కణితి అంబేద్కర్ కాలనీ, సిద్ధార్ధ నగర్ ల లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత అంబేద్కర్ దే, సమాజంలో అందరికీ సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాడారు,ఆయన మరణించిన తేదీ డిసెంబర్ 6న ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన సేవలకు గౌరవ సూచకంగా ప్రతి ఒక్కరూ నివాళులర్పిస్తారన్నారు.ఈ కార్యక్రమం లో రాజన్ రాజు, ఆనంద్ కుమార్, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, దేవ పోలయ్య, ముప్పిన. సురేష్, సిద్దార్ధ నగర్ కాలనీ పెద్దలు బలిరెడ్డి నాగేశ్వరరావు, జెవన్ మూర్తి, ఎం సూరిన్నారాయణ, బాల్ భాస్కరరావు,ఎస్ ఆదినారాయణ,బల్ల అప్పారావు,ప్రభాకర్ రావు, సుందర్ మూర్తి, గణపతి, మాస్టర్ లింగయ్య, ఆది శేషయ్య, జక్రియస్ శివరామకృష్ణ, ఆశీర్వాదం,డి. అప్పారావు, డేవిడ్ మోహన్ రావు, ఎం అప్పారావు, ప్రభాకర్ రావు,కణితి అంబేద్కర్ కాలనీ పెద్దలు ముప్పిని సురేష్, దేవ పోలయ్య, బలిరెడ్డి ఉదయభాస్కర్, సబ్బవరపు బుజ్జి, సబ్బవరపు కనకరాజు, ముప్పిని రాజకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో పెరిగిన చలి



**పాడేరు, పతాకం న్యూస్:** తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గిపోయి పొడి వాతావరణం నెలకొనడంతో మన్యంలోని కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతన్నాయి. తెల్లవారుజాము నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు దట్టంగా కమ్ముకుంటున్నది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై శీతల గాలులు వీచాయి. అరకులోయలో 11.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ముంచంగిపుట్టులో 11.3, పెదబయలులో 12.1, డుంబ్రిగుడలో 12.6, జి.మాడుగులలో 13.6, హుకుంపేటలో 13.7, చింతపల్లిలో 14.5, పాడేరులో 15.5, కొయ్యూరులో 16.1 డిగ్రీలు నమోదయ్యాయి. ముంచంగిపుట్టు, మండల పరిధిలో చలితీవ్రత పెరుగుతున్నది. మండల కేంద్రంలో ఉదయం తొమ్మిది గంటల వరకు పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. దీంతో వాహనాలు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. మంచు, చలితీవ్రత కారణంగా శ్వాస సంబంధిత సమస్య వున్న వారు, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. చలిబారి నుంచి ఉపశమనం కోసం చలిమంటలు వేసుకుంటున్నారు. కొయ్యూరు, మండలంలో రెండు రోజుల నుంచి చలి తీవ్రత, పొగమంచు పెరిగాయి. ఉదయం 10 గంటల వరకు మంచు ప్రభావం తగ్గడంలేదు. సాయంత్రం నాలుగు గంటలకు సూర్యాస్తమ వాతావరణం నెలకొంటున్నది. రాత్రి పది గంటల నుంచే మంచు కురువడం మొదలవుతున్నది. జాతీయ రహదారిపై వాహనాలు నెమ్మదిగా ప్రయాణిస్తున్నాయి.

# కొత్తవలసలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం



**కొత్తవలస, పతాకం న్యూస్:** కొత్తవలస లోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, కార్యదర్శి కె.విజయ్ బాబు ఆధ్వర్యంలో శనివారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లునాయుడు మాట్లాడుతు మార్కెటింగ్ కమిటీ అభివృద్ధి కి సభ్యులు కృషి చెయ్యాలని కోరారు. కొత్తవలస మార్కెటింగ్ కమిటీ సుధీర్ఘ కాలం ఘన చరిత్ర ఉన్న నేడు ఆదాయం తగ్గడంతో అభివృద్ధికి నోచుకోలేదు అని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి చొరవతో కార్యాలయానికి సొంత భవనం నిర్మాణం కొరకు స్థలం కేటాయించడం సంతోషదాయకం అని ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే కార్యాలయం నిర్మాణం చెప్పడతామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యదర్శి కె. విజయ్ బాబు సెప్టెంబర్, అక్టోబర్ నెలల ఆదాయాన్ని చదివి వినిపించారు, అనంతరం మార్కెటింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతు మార్కెటింగ్ కమిటీ అభివృదికి ఆదాయం పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు మలువలస శ్రీను, ఎర్ర వెంకట లక్ష్మి, గేదల శ్రీనమ్మ,ఆడారి రమేష్,గనివాడ వెంకటలక్ష్మి,గనివాడ అర్జున్ రావు,మిడతన సావిత్రి,పిన్నింటి సుశీల,అక్కివారపు సుశీల మార్కెటింగ్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింహాచలంలో విషాదం.. లాడ్జిలో ఉరేసుకుని తల్లీ, కుమారుడు ఆత్మహత్య

**సింహాచలం, పతాకం న్యూస్:** విశాఖ పట్నంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సింహాచలంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో తల్లి, కుమారుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న గోపాలపట్నం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతులను గాజువాకకు చెందినవారిగా గుర్తించారు. గోపాలపట్నం సీఐ ఎల్. సన్యాసి నాయుడు తెలిపిన వివరాల ప్రకారం, పాత గాజువాక శ్రీనివాస్‌నగర్‌కు చెందిన 39 ఏళ్ల గయప్పాంజన్ హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన యువతిని వివాహం చేసుకున్నారు. భార్యభర్తల మధ్య వివాదం కారణంగా 2023లో ఆయన భార్య నాంపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

# మరమ్మతులకు నోచుకోని షట్టరు

## వృథాగా పోతున్న సాగునీరు



**గరుగుబిల్లి, పతాకం న్యూస్:** తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని షట్టరు మరమ్మతులకు గురైంది. దీంతో గత 15 రోజులకు పైగా ప్రధాన కాలువ నుంచి సాగునీరు వృథాగా పోతోంది. దిగువ ప్రాంతాలకు నీరు చేరుతుండడంతో గరుగుబిల్లి, వీరఘట్టం మండ లాల్లో మొదటి బ్రాంచి పరిధిలోని శివారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి కోతలు పూర్తయిన సమయంలో సాగునీరు సరఫరా అవుతుండడంతో ఎడమ ప్రధాన కాలువ పరిధిలోని రైతులు పంటలు తెచ్చుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. మరోవైపు వీరఘట్టం మీదుగా పాలకొండలోని పలు వీధులు, రహదారులపై తోటపల్లి సాగునీరు చేరుతుంది. దీంతో ప్రజలు, వాహనదారుల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. దీనిపై అధికారులు, సాగునీటి సంఘాలు స్పందించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. తోటపల్లి ప్రాజెక్టు పరిధిలో 2008లో ఎడమ ప్రధాన కాలువకు సాగునీరు సరఫరా చేసేందుకు షట్టరు ఏర్పాటు చేశారు. అయితే సుమారు 17 ఏళ్లుగా ఎటువంటి మరమ్మతులు చేపట్టక పోవ డంతో ఏటా సాగునీరు విడుదల సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం షట్టర్ మరమ్మతులకు గురవడంతో ఎడమ కాలువ నుంచి వృథాగా సాగునీరు సరఫరా అవుతోంది. అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల నిర్వహించకుంటే ప్రాజెక్టు ప్రాంతంలో నిరసనకు దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సంబంధిత జల వనరులశాఖ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో నిర్వహణ పనులు నిర్వహించి రబీకి సాగునీరు సరఫరా అయ్యేలా దృష్టి సారించాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు. రెండు రోజుల కిందట ఎడమ ప్రధాన కాలువ సాగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసి నాగావళి లోకి మళ్లించేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే ఈ పనులు చేపడుతున్న సమయంలో ముగ్గురు లస్కర్లు ఎడమ ప్రధాన కాలువలో పడబోయారు. ఐరన్ గజాలు సహాయంతో త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. యంత్రం సహాయంతో పనులు నిర్వహించినా నీటి ప్రవాహాన్ని అడ్డుకట్ట వేయలేక సిబ్బంది వెనుదిరిగారు.

# బానయ్యకోనేరు ప్రాంతంలో మంచి నీరు బదులు బురద నీరు వస్తుందని నిర్వాసితులు ఆందోళన



**చోడవరం, పతాకం న్యూస్ :** చోడవరం పంచాయతీ బానయ్యకోనేరు ప్రాంతంలో మంచినీరు బదులు బురద నీరు వస్తా ఉంది అక్కడ నిర్వాసితులు బురద నీరు తాగడం వల్ల ఆరోగ్యాలు క్షీణిస్తూ ఉన్నాయి గతంలో చాలా సందర్భాల్లో కొళాయినిండా బురద నీరు వస్తుందని తెలియపరిచిన పంచాయతీ అధికారులు స్పందించలేకపోవడంతో ఇక్కడ నివసిస్తున్న ప్రజలు మంచినీళ్లు లేక చాలా అవస్థలు పడతా ఉన్నారని అధికారులు తెలియజేసిన పట్టించుకునే పరిస్థితి లేదు బురద నీరూ రాకుండా మంచినీరు వచ్చే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి సోమధుల దేవి మరియు స్థానిక నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ

**గాజవాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భానోజీ తోట వాస్తవ్యులు యోగేష్, తులసి, భాను ప్రకాష్ , దినేష్, మహాలక్ష్మి, ఈశ్వరి వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమిం

## నెల్లూరును ముంచిన దిత్వా



**నెల్లూరు, పతాకం న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు కురిసిన అతి భారీ వర్షాలు నెల్లూరు జిల్లా రైతులను నిండా ముంచాయి. మొత్తం 19 మండలాలపై తీవ్ర ప్రభావం చూపింది. నెల్లూరు కార్పొరేషన్‌తోపాటు 188 గ్రామాల్లో 12,315 మంది తుఫాన్ బాధితులుగా మిగిలారు. వ్యవసాయ సీజన్ ప్రారంభ దశ కావడంతో రైతులకు నష్టంతోపాటు శ్రమ వృథా అయ్యింది. 6439 హెక్టార్లలో (16,097 ఎకరాలు) పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. 85 చోట్ల చెరువులు, కాలువలకు డ్యామేజీ కాగా, తాత్కాలిక మరమ్మతులకు రూ.4.5 కోట్లు అవసరమవుతాయని ఇరిగేషన్ అధికారులు అంచనా వేశారు. 14 చోట్ల 33 కేవీ ఫీడర్స్, 45 చోట్ల 11 కేవీ ఫీడర్స్, 8 సబ్‌స్టేషన్లు, దెబ్బతిన్నాయి. 30 ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురికాగా, 33 కేవీ పోల్స్ రెండు, 11 కేవీ పోల్స్ 13, ఎల్‌టీ పోల్స్ 7 దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఇక చాలా చోట్ల రోడ్లు దెబ్బతినడంతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు భారీగానే నష్టం వాటిల్లింది. అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో తుఫాన్ నష్టాలను అంచనా వేస్తోంది. ఇందుకు ఆయా శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నాయి. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు.

## ఇండిగో విమానాల రద్దు.. రైల్వేశాఖ ప్రత్యేక సర్వీసులు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఇండిగో విమానాల రద్దుతో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విమాన ప్రయాణికులు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని రైల్వేశాఖ ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసింది. దేశ వ్యాప్తంగా 114 అదనపు ట్రిప్పులను నడుపుతోంది. అంతేకాకుండా 37 రైళ్లకు 116 అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసింది. సబర్మతి-ఢిల్లీ మధ్య ప్రత్యేక రైలు నడుస్తుందని ప్రకటించింది. అదనపు కోచ్‌లు, ప్రత్యేక రైళ్లు ఏర్పాట్లు చేసినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. 18 రైళ్లలో ప్రయాణికుల సామర్థ్యాన్ని పెంచినట్లు దక్షిణ రైల్వే తెలిపింది. అలాగే 3 కీలక రైళ్లలో స్లీపర్ క్లాస్ కోచ్‌లు పెంచినటుంల తూర్పు రైల్వే శాఖ ప్రకటించింది. 8 రైళ్లలో థర్డ్ ఏసీ, చైర్‌కార్ కోచ్‌లను పెంచినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది. థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్‌లను పెంచిన పశ్చిమ రైల్వే శాఖ తెలిపింది. సెకండ్ ఏసీ కోచ్‌లను అదనంగా వేసిన ఈస్ట్ సెంట్రల్ రైల్వే తెలిపింది.

## ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం, పతాకం న్యూస్:** శ్రీశైల మహా క్షేత్రం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు ఏర్పాట్లు చేయడానికి ఆలయ విభాగాధిపతులు సిద్?ం కావాలని ఈవో శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు 11 రోజులపాటు జరుగనున్న బ్రహ్మోత్సవాల్లో భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకో వాలని సూచిస్తూ వైదిక కమిటీతోపాటు ఇంజనీరింగ్ అధికా రులు, ఏఈవోలు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రంలో రద్దీ పెరు గుతున్నందున గత యేడాదితో పోల్చుకుని మరో 30శాతం వస తుల కల్పన మెరుగుపర్చాలని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు నిత్యం జరిగే కైంకర్యాలను ఆలయ సాంప్రదాయం ప్రకారం సమయపాలన పాటిస్తూ శాస్త్రోక్తంగా నిర్వహించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైదిక కమిటీకి సూచించారు. పాదయాత్ర భక్తుల వసతుల కల్పనకు సంబంధిత శాఖల సమన్వయంతో నెలరోజుల ముందుగానే పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర పరిధిలో చలువ పందిళ్లు, శౌచాలయాలు, క్యూలైన్ల మరమ్మతులు, మంచినీటి కుళాయిలు, అల్పాహార పంపిణీ, అన్నప్రసాద భవనాలు, ఉద్యానవనాలు, విద్యుద్దీపాలం కరణ, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, క్లాక్‌రూంలు, సూచిక బోర్డులు, ప్రధాన కూడళ్లలో సహాయ కేంద్రాలు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేలా పోలీస్‌శాఖ వారితో కలిసి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌కమింగ్ అండ్ అవుట్ గోయింగ్ రూట్‌మ్యాప్ రూపొందిం చడం, టోయింగ్ వాహనాలు, వైద్య శిబిరాలు, అంబులెన్సుల ఏర్పాట్లు, పాతాళగంగ వద్ద రక్షణ కంచ, దుస్తుల మార్చుకునే గదులు, మెట్టమార్గం మరమ్మతుల వంటి మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా గుత్తేదారులతో నాణ్యమైన పనులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ నర్సింహారెడ్డి, పీఆర్వో శ్రీనివా సరావు, ఎడిటర్ అనిల్‌కుమార్‌తో పాటు ఏఈవోలు, డీఈలు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీలలో 'నానో' తప్పనిసరి!

## యూరియా, డీఏపిలకు లింక్.. కేంద్రం, కంపెనీలు, డీలర్ల ఒత్తిళ్లకు లొంగుబాటు




**అమరావతి, పతాకం న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పిఎసిఎస్)లో నానో ఎరువుల అమ్మకాలను ప్రభుత్వం తప్పనిసరి చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఘన రూపంలో ఉండే సంప్రదాయ యూరియా, డిఎపి కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా నిర్దేశించిన పరిమాణం మేరకు నానో ఎరువులను కొనుగోలు చేయాలన్న నియమాన్ని ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఎరువుల కంపెనీలు, ప్రైవేటు డీలర్ల ఒత్తిడి మేరకు ప్రభుత్వం సొసైటీలలో సంప్రదాయ ఎరువులకు నానో ఎరువులను లింక్ చేసి అమ్మించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ రబీ నుంచే నానో లింక్‌ను అమల్లో పెట్టేందుకు యత్నాలు ముమ్మరం చేసింది. ఎరువుల సబ్సిడీని వీలైనంతగా తగ్గించుకునేందుకు మోడీ ప్రభుత్వం పథకాలు రచించింది. ముందటి మూడేళ్ల వినియోగం సరాసరి లెక్కగట్టి దానిపై ఏడాదికి పది శాతం వాడకం తగ్గించాలన్నది లక్ష్యం. అత్యధికంగా సబ్సిడీ ఇస్తున్న సంప్రదాయ యూరియా, డిఎపిలకుకు ప్రత్యామ్నాయంగా ద్రవ రూపంలోని నానో ఎరువులను ప్రవేశపెట్టి వాటిని రైతులకు అలవాటు చేసేందుకు టార్గెట్లు నిర్ణయించి బలవంతంగా అమ్మిస్తోంది. శాస్త్రీయంగా ఎంతమాత్రం నిరూపణకానందున, సరైన అవగాహన కల్పించనందున రైతులు నానో ఎరువులను తిరస్కరిస్తున్నారు. కేంద్రం ఒత్తిడి మేరకు సంప్రదాయ ఎరువులు కావాలంటే తప్పనిసరిగా నానో ఎరువులను కొనాలని కంపెనీలు బలవంతంగా అంటగడుతుండగా, అలవాటైన సంప్రదాయ ఎరువుల కోసం తమకు ఇష్టంలేకపోయినా రైతులు అవసరం లేని నానో ఎరువులను విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసి వాడకుండా పక్కన పడేస్తున్నారు. ఇప్పటి వరకు ఈ లింక్ విధానం కేవలం ప్రైవేటు డీలర్లకే పరిమితమైంది.

కంపెనీలు బలవంతంగా నానో ఎరువులను అంటకట్టడం పట్ల రైతులు ప్రైవేటు దుకాణాలకు కాకుండా సొసైటీల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో అదనుకు కేంద్రం నుంచి రాష్ట్రానికి యూరియా సరఫరా కాకపోవడంతో తీవ్ర కొరత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి రాష్ట్రానికి వచ్చిన యూరియాలో 70 శాతం తన అధీనంలోకి తెచ్చుకొని మార్క్‌ఫెడ్ ద్వారా సొసైటీలకు పంపి అమ్మించింది. సొసైటీలు అధికారపార్టీ పెత్తనంలో ఉండటంతో యూరియా పక్కదారి పట్టి కొరత సమస్య తీవ్రమై సరఫరా గొలుసు అస్తవ్యస్తమైందన్న విమర్శలను ప్రభుత్వం ఎదుర్కొంది. కాగా డిమాండ్ ఉన్న ఎరువును ప్రభుత్వం 50 శాతం కాకుండా 70 శాతం తీసుకోవడంతో కంపెనీలు, ప్రైవేటు డీలర్లు అసంతృప్తిగా ఉన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎరువు కనబడకపోవడంతో రైతులు ఆందోళన చెంది రోడ్డెక్కారు. సమస్య పరిష్కారం కావాలంటే రాష్ట్రానికి వచ్చిన ఎరువులో 70 శాతం కాకుండా గతంలోమాదిరి 50 శాతానికి సర్కార్ కోటా తగ్గించుకోవాలని కంపెనీలు, డీలర్లు చేసిన డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. అంతేకాకుండా సొసైటీలలోనూ మామూలు ఎరువులకు నానో లింక్ పెట్టి తమ వ్యాపారం నష్టపోకుండా బ్యాలెన్స్ చేయాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం సూచనాప్రాయంగా ఓకే చెప్పినట్లు తెలిసింది.

ఇప్పటి వరకు సొసైటీలలో కొద్ది మొత్తంలో నానో ఎరువులు అమ్మినా రైతుల ఇష్టాఇష్టాలకు వదిలేశారు. ఇక నుంచి సంప్రదాయ యూరియా, డిఎపి కావాలంటే నానో ఎరువులు కొనాల్సిందే. యూరియాను తగ్గించేందుకు కేంద్రం 3 యూరియా బస్తాలకు ఒక నానో యూరియా బాటిల్ అమ్మాలని నిర్దేశించింది. ఆ తరహాలో సొసైటీలలో 3:1 నిష్పత్తిలో రైతులకు నానో ఎరువులను అంటగట్టాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ఖరీఫ్, రబీ కలుపుకొని 2025-26లో 2.6 లక్షల యూరియా (500 మి.లీ.) బాటిళ్లు, లక్ష వరకు డిఎపి బాటిళ్లు మార్కెట్ చేయాలన్నది కేంద్రం టార్గెట్. ఆ టార్గెట్‌ను చేరేందుకు ఈ రబీ నుంచి సొసైటీల్లో రైతులకు నానో ఎరువులను బలవంతంగా అంటగట్టడానికి ఎపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# సిగరెట్లలో గంజాయి.. ఏలూరులో విచ్చలవిడిగా విక్రయాలు

**ఏలూరు, పతాకం న్యూస్:** రాష్ట్రంలో గంజాయి ముఠా రోజురోజుకు కొత్తదారులు వెతుక్కుంటుంది. పోలీసుల నిఘా పెరగడంతో సిగరెట్లలో గంజాయిని పెట్టి దుకాణాల్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. గంజాయి సిగరెట్ ఒకటి రూ.50, ప్యాకెట్ అయితే రూ.వంద నుంచి రూ.500 వరకూ విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఏలూరు జిల్లా కేంద్రం ఏలూరులోని వైఎస్‌ఆర్ కాలనీ, కొత్తపేటలోని చేపల తూము సెంటర్, తంగెళ్లమూడి, బాలయోగి వంతెన, బీడీకాలనీ, లంబాడీ పేట వంటి ప్రాంతాల్లో జోరుగా విక్రయాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో సాయంత్రం అయితే దారి వెంట వెళ్లే ద్విచక్రవాహనదారులను, పాదాచారులను సైతం కొంతమంది గంజాయి మత్తులో అడ్డుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసుల నిఘా లేనటువంటి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికల్లో గంజాయి గుప్పుమంటుంది. శ్మశానాలను గంజాయి స్థావరాలుగా మార్చుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. యువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠా జోరుగా విక్రయాలు చేస్తోంది. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ మొత్తం 15 గంజాయి కేసులు నమోదవ్వగా రూ.50 లక్షలకుపైగా విలువ చేసే గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. 12 వాహనాలను స్వాధీనం చేసుకోగా, 49 మందిని అరెస్టు చేశారు. జిల్లాకు సంబంధించి 28, ఇతర జిల్లాలకు చెందిన 18, ఇతర రాష్ట్రాలకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేశారు. పట్టుకున్న గంజాయిని గడిచిన అక్టోబర్‌లో గుంటూరులో తగలబెట్టారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లావ్యాప్తంగా నాటుసారా, గంజాయి విక్రయాలు పెద్దఎత్తున పెరిగాయి. అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలు ఉండటంతో పోలీసులు సైతం ఏమీ చేయాలని పరిస్థితి అప్పట్లో కొనసాగింది.కొంతమంది పోలీసులు సైతం గంజాయి బ్యాచ్‌తో చెట్టపట్టాలు వేసుకుని తిరిగినట్లు అప్పటో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి కట్టడికి చర్యలు తీసుకుంది. పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి గంజాయి కట్టడి చేసేందుకు ముందుకు సాగుతున్నారు. అయినప్పటికీ వివిధ రూపాల్లో గంజాయి అమ్మకాలు సాగుతూనే ఉన్నాయి. గడిచిన ఏడాదిలో పట్టుబడిన గంజాయి లెక్కలే అందుకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పొచ్చు.

ఒడిశా నుంచి రైలు మార్గం గుండా ఏలూరుకు గంజాయి చేరుతున్నట్లు సమాచారం.రైళ్లలో సాధువుల రూపంలో ప్రయాణిస్తున్న వారి ద్వారా గంజాయి ఇక్కడకు చేరుతున్నట్లు ప్రచారం సాగుతోంది. పోలీసులు సైతం రైలు, బస్టాండ్‌లపై ఎక్కువ నిఘా పెంచినట్లు చెబుతున్నారు. పోలీసుల కళ్లు గప్పి తాము అనుకున్న ప్రాంతాలకు గంజాయి మాఫియా సరుకును చేరుస్తోంది.మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు.



ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగిందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఏ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ దినేశ్‌కుమార్



**పాడేరు, పతాకం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ దినేశ్‌కుమార్ పలు శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు సత్వరమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బొడ్డాపుట్టు గ్రామానికి చెందిన టి.రొయిల కోరారు. చింతపల్లి మండలం గొర్రెలగెడ్డ గ్రామానికి అంగన్‌వాడీ కేంద్ర మంజూరు చేయాలని సర్పంచ్ జి.శ్యామల, గ్రామస్థులు జి.వెంకటస్వామి, జి.రాజేశ్వరి తదితరులు అర్జీ అందజేశారు. పాడేరులోని లోచలిపుట్టు వీధికి చెందిన తనకు అధికారులు ఇంటి స్థలం పట్టా ఇచ్చినప్పటికీ, స్థలం చూపించలేదని జి.పార్వతి ఫిర్యాదు చేశారు. పెదబయలు మండలం ఇంజెరి పంచాయతీ వనగరాయి, సరియాపల్లి గ్రామాలకు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయడంలేదని, దీనిస్థానంలో కొత్తది అమర్చాలని స్థానికులు కోరారు. హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ బాకూరువలస నుంచి పొంటారిపాడు గ్రామానికి తారురోడ్డు నిర్మించాలని ఎంపీటీసీ సభ్యుడు మజ్జి హరి, గ్రామస్థులు కోరారు. పాడేరు మండలం వంజంగి పంచాయతీ పోతురాజుమెట్ట, పైనంపాడు, రాసమెట్ట గ్రామాల్లోని పాఠశాలలకు భవనాలను నిర్మించాలని స్థానికులు కె.రాజారావు, కె.యేసయ్యబాబు, పి.కొండమ్మ అర్జీ అందజేశారు. పాడేరు మండలం జి.ముంచంగిపుట్టు పంచాయతీ కొత్తవీధి గ్రామానికి ఇంటింటా తాగునీటి కుళాయిలు వేయాలని పి.పద్మ, వి.కన్యాకుమారి, పి.స్వాతి, తదితరులు వినతిపత్రం సమర్పించారు. కాగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారులు అందజేసిన వారు తమ సమస్య పరిష్కారానికి నోచుకోకపోతే 1100 నంబర్‌కు ఫోన్ చేయాలని కలెక్టర్ దినేశ్‌కుమార్ సూచించారు. అర్జీలకు సంబంధించిన ఎండార్స్‌మెంటును అర్జీదారులకు రిజిస్టర్ పోస్టులో పంపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు

# డయాలసిస్ చేయించుకుంటున్నారా?

## డయాలసిస్ పేషెంట్స్ తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటి?

కిడ్నీ జబ్బుతో బాధపడుతున్నప్పుడు ఏం తినాలన్నా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే. ప్రొటీన్ ఆహారాన్ని ఎక్కువగా తినకూడదని, నీళ్లు ఎక్కువగా తాగకూడదని, పొటాషియం లభించే వాటిని తక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. అయితే డయాలసిస్? చేయించుకోనేటప్పుడు ఈ ఆంక్షలు మారిపోతుంటాయి. కిడ్నీ జబ్బు ఉన్నప్పటికీ డయాలసిస్?లో మాత్రం ప్రొటీన్?ను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలో డయాలసిస్ చేయించుకుంటున్న వారు ఆహారం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! డయాలసిస్ రోగులు ప్రొటీన్‌ను సరైన మోతాదులో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరానికి బలం ఇవ్వటమే కాకుండా, డయాలసిస్ సమయంలో కోల్పోయిన ప్రొటీన్?ను భర్తీ చేస్తుందని తెలియజేస్తున్నారు. అయితే, ప్రొటీన్ మోతాదు తప్పనిసరిగా డాక్టర్లు సూచించినంత మాత్రమే తీసుకోవాలంటున్నారు. హీమోడయాలసిస్ చేయించుకుంటున్న వ్యక్తులు సాధారణంగా ఎక్కువ ప్రొటీన్ తినవలసి ఉంటుందని అధ్యయనం పేర్కొంది.

డయాలసిస్ పేషెంట్స్‌లో ప్రొటీన్ ఎంత తీసుకోవాలనే విషయంలో అపోహ ఉంటుంది. సాధారణంగా కిడ్నీ సమస్య సివియర్ స్టేజ్?లో ఉన్నవారికి ప్రొటీన్? తక్కువగా తీసుకోవాలని చెబుతుంటాం. ఇలాంటి వారి కిడ్నీ 30 నుంచి 40 శాతం పనిచేస్తూ ఉంటుంది. కిడ్నీ డామేజ్ కాకుండా ఉండడం కోసం ప్రొటీన్ ఇంటేక్ అనేది రోజూ 0.8-1 గ్రామ్/కేజీ కంటే ఎక్కువగా తీసుకోవద్దని సూచిస్తాం. కానీ, డయాలసిస్ పేషెంట్స్‌కి ప్రొటీన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. నాన్ వెజ్ తీసుకోవడం. ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఎగ్స్, పన్నీరు లాంటివి తీసుకోవాలి. డైలీ 1.2గ్రామ్/కేజీ తీసుకోవడం చాలా మంచిదని నెఫ్రాలజిస్ట్ డా. జి. శ్రీధర్ తెలిపారు. మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోతే శరీరంలో పొటాషియం,



ఫాస్ఫరస్ పేరుకుపోతాయని అధ్యయనం పేర్కొంది. రక్తంలో అధిక ఫాస్ఫరస్ ఉంటే ఎముకలు బల హీనంగా, పెళుసుగా మారిపోయి విరిగిపోయే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతు న్నారు. ఇక, పొటాషియం ఎక్కువైతే తీవ్రమైన గుండె సమస్యలను కలిగిస్తుందని చెబుతున్నారు. అందుకే పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, నారింజ, బంగాళాదుంపలు వంటివి పరిమితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఫాస్ఫరస్ అధికంగా ఉండే ఆహారాలు కూడా డయాలసిస్ రోగులకు ప్రమాదకరమే అంటున్నారు. అందుకే, వీటిని ఎంత పరిమితంగా తీసుకుంటే అంత మంచిదని చెబుతున్నారు. కిడ్నీ ఫంక్షన్ 10 శాతం కన్నా తక్కువగా ఉంటే చాలామందికి యూరిన్ రాదు.

ఇలాంటివారు డయాలసిస్ చేయించుకుంటే, వారు 3 గ్రాముల కన్నా తక్కువగా ఉప్పు తీసుకోవాలి. అలాగే, అన్ని ద్రవ పదార్థాలూ కలిపి కూడా ఒక రోజులో 1 లీటర్ కంటే ఎక్కువగా నీరు తీసుకోకూడదు -డా. జి. శ్రీధర్, నెఫ్రాలజిస్ట్

డయాలసిస్ రోగులు ఉప్పు తక్కువగా వాడటం కూడా అత్యంత అవసరమంటున్నారు నిపుణులు. ఉప్పు అధికంగా తీసుకుంటే శరీరంలో నీరు నిలిచిపోతుందని చెబుతున్నారు. ఫలితంగా, రక్తపోటు పెరుగుతుందని పేర్కొంటున్నారు. అందుకే, ఆహారాల్లో ఉప్పు తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా, నిల్వ పచ్చళ్లు, వేపుళ్లు, అప్పడాలు, ప్యాక్డ్ ఫుడ్స్?కు దూరంగా ఉండాలని తెలియజేస్తున్నారు. రోజూ తాగాల్సిన నీటి పరిమాణాన్ని కూడా వైద్యులు సూచించినట్లే తాగాలని పేర్కొంటున్నారు.

నీరు ఎక్కువ తాగితే శరీరంలో ఫ్లూయిడ్స్ పెరిగిపోయి శ్వాస సమస్యలు రావచ్చని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో డయాలసిస్ పేషెంట్స్ తాజా కూరగాయలతో వండిన ఆహారాలు, అన్నం లాంటివి తింటే ఎంతో ఆరోగ్యకరమని సూచిస్తున్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న వారు కచ్చితంగా డాక్టర్ లేదా డైటీషియన్ సలహా లేకుండా ఏ ఆహారాన్ని తినకూడదని పేర్కొంటున్నారు. చిన్న చిన్న తప్పిదాలు కూడా వారిలో పెద్ద సమస్యలకు దారి తీస్తాయని తెలియజేస్తున్నారు.



# ముఖం మీద మచ్చలు, బ్లాక్‌హెడ్స్‌ని ఇలా పోగొట్టుకోండి..

చాలా మంది తమ చర్మాన్ని అందంగా ఉంచుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ముఖం మీద మచ్చలు, పింపుల్స్ లాంటివి ఉంటూనే ఉంటాయి. వీటి కోసం మార్కెట్లో ఇప్పుడు అనేక ప్రొడక్ట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటిలో ఎక్కువ కెమికల్స్ వాడతారు. కాబట్టి ఎక్కువగా మనం ముఖం మీద వాటిని అప్లై చేసుకోవడం మంచిది కాదు. కెమికల్స్‌కి బదులుగా మీరు సహజసిద్ధమైన హోమ్ రెమెడీస్‌ని ఇంట్లోనే తయారు చేసుకుని పాటించవచ్చు. వీటి వల్ల మీకు సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. పైగా నాచురల్‌గానే మీరు మంచి లుక్‌ని పొందొచ్చు. ముఖం మీద పింపుల్స్, మచ్చలు వంటివి సులువుగా వీటి వల్ల మాయమైపోతాయి అని డెర్మటాలజిస్ట్ చెబుతున్నారు. మరి వాటి కోసం ఇప్పుడు తెలుసుకుందాం. యాక్నే, పింపుల్స్ వంటి సమస్యలు చాలామందిలో ఉంటాయి. ఎక్కువగా అది ఆయిల్ స్కిన్ వాళ్లల్లో కనపడుతుంది. ఈ యాక్నే కారణంగా మచ్చలు ఉండిపోతాయి. ఆయిల్ స్కిన్ వాళ్లకి ఎక్కువగా పింపుల్స్, బ్లాక్ హెడ్స్, మచ్చలు వంటివి ఉం టాయి. మొదట యాక్నే బ్లాక్ హెడ్ నుంచి మొదలవుతుంది.వాటిని కనుక పట్టించు కోకుండా ఉంటే టిష్యూస్‌ని అవి ఇరిటేట్ చేస్తాయి. ఆ తర్వాత ఇన్ఫ్లమేషన్ మరియు పింపుల్స్‌కి దారితీస్తాయి. ఆయిల్ స్కిన్ వాళ్ళు ఆయిల్‌ని తగ్గించుకుంటూ ఉండడం మరియు బ్లాక్ హెడ్స్‌ని తొలగించుకోవాలి. ఇవి చాలా ముఖ్యం. ఒత్తిడి కూడా ఎక్కువ యాక్నేకి దారితీస్తుంది. ఎటువంటి చిట్కాలు పాటిస్తే ముఖం బాగుంటుంది ..?, ఇటువంటి మచ్చలు ఎలా దూరం చేసుకోవాలి ...? ఇలా అనేక విషయాలు ఇప్పుడు మనం చూద్దాం. మరి ఆలస్యమెందుకు వాటి కోసం తెలుసుకోండి. చాలా మంది ఎక్కువ సార్లు రోజులో ముఖాన్ని కడుగుతూ ఉంటారు. అటువంటి వాళ్ళు ఎక్కువ సార్లు సబ్బు, ఫేస్ వాష్‌తో కడుక్కోవడం మానేయండి. ఇది కూడా మీకు బాగా సహాయపడుతుంది. ఎక్కువ సార్లు ముఖం కడుక్కోవడం వల్ల ఇబ్బందులు కూడా వస్తాయి గమనించాలి. ఎక్కువగా ఆయిల్‌తో కూడిన క్రీములు, మాయిశ్చరైజర్లు తగ్గించడం మంచిది. మీ చర్మం బాగా డ్రైగా ఉంటే అప్పుడు ఈ టెక్నిక్‌ని మీరు పాటించండి. దీనితో మీకు మంచి బెనిఫిట్ కలుగుతుంది. కావాలంటే మీరు ఒకసారి ట్రై చేయండి. మీకు మార్పు కనబడుతుంది. యితే దీని కోసం చేయాల్సిందల్లా ఒకటే.. ముందుగా ఒక టీస్పూన్ గ్లిజరిన్ తీసుకుని దానిలో 100 మిల్లీ లీటర్ల రోజ్ వాటర్‌ని కలపండి. ఇప్పుడు ఎయిర్ టైట్ బాటిల్‌లో దానిని వేసి ఫ్రిజ్‌లో పెట్టండి. డ్రైనెస్ తగ్గడానికి కొద్దిగా దానిని తీసుకుని అప్లై చేసుకోండి. ఇలా మీరు అనుసరించడం వల్ల డ్రైనెస్ తగ్గుతుంది. పైగా మీకు మంచి ప్రయోజనం ఉంటుంది. మచ్చలు వంటివి ఎక్కువగా రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. ఆయిల్‌ని తగ్గించడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. గ్రీన్ టీ మంచి ఆస్ట్రిజెంట్ అని చెప్పొచ్చు. దీనికోసం మీరు కొన్ని గ్రీన్ టీ ఆకులు, గ్రీన్ టీ బ్యాగ్‌ని తీసుకుని వేడి నీళ్లలో అరగంట నుంచి గంటపాటు నానబెట్టండి. దీనిని చల్లార్చిన తర్వాత వడకట్టి ఆ నీళ్లని స్కిన్ మీద అప్లై చేసుకోండి. ఇది కూడా మీకు మంచి ప్రయోజనం ఉంటుంది. లేదా కీర దోస తురుము కానీ కీర దోస జ్యూస్ కానీ మీ చర్మానికి మంచి చేస్తుంది. దీనిలో కూడా ఆస్ట్రింజెంట్ ఎఫెక్ట్ ఉంటుంది. దీని కోసం మీరు కీర దోస జ్యూస్‌ని కాని తురుముని కానీ తీసుకొని ముఖానికి అప్లై చేయండి. ఒక పది నిమిషాల పాటు దానిని అలా వదిలేసి ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకోండి. ఇలా మీరు మంచి ప్రయోజనం పొందవచ్చు. కొద్దిగా మీరు ముందు వరి పిండి తీసుకోండి.

అందులో కొద్దిగా పెరుగు, చిటికెడు పసుపు వేసి బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రాంతం లో అప్లై చేయండి. నెమ్మదిగా దీనిని గుండ్రంగా అప్లై చేసుకోండి. కాసేపు అలా వదిలేసి నీళ్లతో కడిగేసుకోండి. బైకార్బొనేట్ సోడా కూడా బాగా పని చేస్తుంది. దానిని కొద్దిగా తీసుకుని నీళ్లు వేసి ముఖం మీద అప్లై చేసుకోండి. బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రాంతంలో దీనిని ఉపయోగించడం వల్ల మీకు మంచి ప్రయోజనం కలుగుతుంది. కనుక ఈ మిశ్రమాన్ని అప్లై చేసి ఐదు నిమిషాల తర్వాత కడిగేసుకోండి. ఇది కూడా మీకు మంచిగా సహాయపడుతుంది.

# కళ తప్పిన నర్సరీలు, శిక్షణ కేంద్రాలు

## కుంచంగి, వైఎన్‌పాలెంలో నిలిచిన మొక్కల పెంపకం, శిక్షణ కార్యక్రమాలు



**అనకాపల్లి, పతాకం న్యూస్:** ఉద్యాన పంటల సాగును ప్రోత్సాహించేందుకు ఏర్పాటు చేసిన ఉద్యాన శాఖ నర్సరీలు, శిక్షణ కేంద్రాలు నిర్లక్ష్యం నీడలో కునారిల్లుతున్నాయి. జిల్లాలో మూడు శిక్షణ కేంద్రాలు వుండగా ఆరేళ్ల నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో రెండు కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో ఉద్యాన పంటలను సాగు చేసే రైతులకు అవసరమైన మొక్కలు, ఆధునిక శిక్షణ కార్యక్రమాలు అందడంలేదు. పూలు, కూరగాయలు, పండ్ల తోటలు వంటి ఉద్యాన పంటల సాగుకు ఆసక్తి చూపే రైతులకు ఆయా పంటల సాగుపై శిక్షణ ఇవ్వడమే కాకుండా నర్సరీల నిర్వహణ ద్వారా రైతులకు తక్కువ ధరకు మొక్కలు అందించడానికి ప్రభుత్వం ఉద్యాన శిక్షణ కేంద్రాలు, నర్సరీలను ఏర్పాటు చేసింది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 2014 నుంచి 2018వ సంవత్సరం వరకు ఉద్యాన కేంద్రాల్లో నర్సరీల పెంపకం, రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఏటా వీటి నిర్వహణకు నిధులు మంజూరు చేసి, రైతులకు మేలు రకం వంగడాలు, మొక్కలను పంపిణీ చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఉద్యాన కేంద్రాల నిర్వహణను గాలికొదిలేసింది. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఏడాది కూడా ఉద్యాన కేంద్రాల నిర్వహణకు రూపాయి కూడా ఇవ్వలేదు. దీంతో ఆయా కేంద్రాలు నిర్వీర్యం అయ్యాయి.

అనకాపల్లి పట్టణంలో ఎనిమిది ఎకరాల్లో, అనకాపల్లి మండలం కుంచంగిలో 14 ఎకరాల్లో, సబ్బవరం మండలం వైఎన్‌పాలెంలో 16 ఎకరాల్లో ఉద్యాన శిక్షణ క్షేత్రాలు ఉన్నాయి. నిర్వహణ కోసం కొన్నేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో కుంచంగి, వైఎన్ పాలెంలలో క్షేత్రాలు కళ తప్పాయి. అనకాపల్లి పట్టణంలోని కేంద్రంలో ఒక ప్రైవేటు వ్యక్తి మొక్కల పెంపకం చేపట్టారు. కుంచంగి, వైఎన్ పాలెంలో రైతులకు శిక్షణ సంగతి అటుంచి.. కనీసం నర్సరీలను కూడా నిర్వహించడలేదు. వాస్తవానికి ఈ కేంద్రాల్లో అధిక దిగుబడి ఇచ్చే పండ్ల మొక్కలు, కూరగాయ విత్తనాలు, పూల తోటలకు నారును పెంచి రైతులకు అందజేయాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇవ్వాలి. కానీ ఐదారేళ్ల నుంచి ఈ కార్యక్రమాలు ఏవీ జరగకపోవడంతో ఉద్యాన పంటలను సాగు చేసే రైతులు ప్రైవేటు నర్సరీలు, వ్యాపారుల నుంచి అధిక ధరలకు పండ్ల మొక్కలు, కూరగాయలు, పూల పంటల నారును కొనుగోలు చేయాల్సి వస్తున్నది. కుంచంగి ఉద్యాన శిక్షణ కేంద్రంలో భవనాల చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. పైకప్పు రేకులు దొంగలపాలయ్యాయి. ఇక్కడ సుమారు ఏడు ఎకరాల్లో కొబ్బరి, ఐదు ఎకరాల్లో జీడిమామిడి, రెండు ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నట్టు ఉద్యాన శాఖ రికార్డుల్లో వుంది. కానీ నిర్వహణ కొరవడడంతో కొబ్బరి, జీడిమామిడి చెట్లలో చాలా వరకు నేలకొరిగాయి. వైఎన్ పాలెంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఉద్యాన శాఖాధికారులు కుంచంగి, వైఎన్ పాలెం కేంద్రాలలో కొబ్బరి దిగుబడులను విక్రయించి, వచ్చిన డబ్బులను వాచ్‌మన్లకు జీతాలు చెల్లిస్తున్నారు.

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నది. ఇందులో భాగంగా రైతులకు శిక్షణ శిబిరాలు, తక్కువ ధరకు మొక్కలు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించింది. మేరకు జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. కుంచంగి, వైఎన్ పాలెం ఉద్యాన కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు జిల్లా ఉద్యాన శాఖాధికారులు చర్యలుచేపట్టారు. ఈ కేంద్రాల్లో నీటి సదుపాయం పనులకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు జిల్లా ఉద్యాన శాఖాధికారి శిరీషా తెలిపారు. అదే విధంగా రైతులకు లాభదాయకంగా ఉండే ఉద్యాన పంటల నర్సరీల పెంపకానికి ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్టు చెప్పారు. ఆమోదం లభించగానే కుంచంగి, వైఎన్ పాలెం ఉద్యాన కేంద్రాల్లో రైతు శిక్షణ శిబిరాలతోపాటు నర్సరీల పెంపకం చేపడతామని ఆమె తెలిపారు.

# భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర పెరిగిందన్న నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ప్రపంచం ఆర్థిక మందగమనం గురించి మాట్లాడుతున్న ప్రస్తుత తరుణంలో మన దేశం వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మహిళలు ప్రతి రంగంలో తమదైన ముద్ర వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ, భారతదేశ అభివృద్ధిలో నారీశక్తి పాత్ర గణనీయంగా పెరిగిందని, దీని ఫలితాలు ఇప్పటికే కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. వలస పాలన నాటి మూలాలను పూర్తిగా వదిలించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు. భారతదేశం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా భారత్ ఎదుగుతోందని మోదీ పేర్కొన్నారు. 2025లో ప్రభుత్వం సాధించిన మైలురాళ్లలో ప్రత్యక్ష పన్ను వ్యవస్థలో భారీ సంస్కరణలు ఒకటని ఆయన అన్నారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదని గుర్తు చేశారు.

# భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) వచ్చే ఏడాది ప్రారంభంలో భారతదేశానికి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ఎంజీ) మొదటి బ్యాచ్‌ను సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 1,70,000 న్యూ-ఏజ్ కార్బైన్‌లను సరఫరా చేయడానికి ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ అంశం చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షూకి స్కాట్జ్ పేర్కొన్నారు.




# ఎట్టకేలకు టాస్ నెగ్గిన టీమిండియా

## రెండేళ్లలో ఇదే తొలిసారి



వన్డే ఫార్మాట్‌లో వరుసగా 20సార్లు టాస్ ఓడిన టీమ్ఇండియా ఎట్టకేలకు ఈ పరంపరకు ఫుల్? స్టాప్ పెట్టింది. విశాఖపట్టణం వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డేలో భారత కెప్టెన్ కేఎల్ రాహుల్ టాస్ నెగ్గాడు. ఈ మ్యాచ్?లో టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే ఈ మ్యాచ్?కు ముందు టీమ్ఇండియా వన్డేల్లో వరుసగా 20సార్లు టాస్ ఓడిన చెత్త రికార్డు మూటగట్టుకుంది. ఈ చెత్త రికార్డ్?కు రాహుల్ ఇవాల్టితో బ్రేక్ వేశాడు. టాస్ కాయిన్‌ను రాహుల్ సాధారణంగా కుడి చేత్తో గాల్లోకి ఎగిరేస్తాడు. కానీ ఈసారి ఎప్పటిలాగా కాకుండా ఎడమ చేత్తో గాల్లోకి వేశాడు. అలా ఈసారి టాస్ నెగ్గాడు. దీంతో భారత్‌కు టాస్‌లో అదృష్టం అలా కలిసొచ్చిందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కాగా, 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ నుంచి వన్డేల్లో టీమ్ఇండియా టాస్ నెగ్గడం లేదు. ఈ రెండేళ్ల కాలంలో రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, శుభ్?మన్ గిల్ ముగ్గురు భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు.

అయితే ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా ఒక కీలక మార్పుతో బరిలోకి దిగింది. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను పక్కనపెట్టింది. అతడి స్థానంలో యువ బ్యాటర్ తిలక్ వర్మను జట్టులోకి తీసుకున్నట్లు రాహుల్ చెప్పాడు. మరోవైపు రెండో వన్డేలో గెలిచి జోరుమీదున్న సౌతాఫ్రికా జట్టులో రెండు మార్పులు చేసింది. బర్గర్, జోర్జి స్థానాల్లో జట్టులోకి రికెల్‌టన్, బార్ట్‌మాన్ వచ్చినట్లు కెప్టెన్ బవుమా తెలిపాడు. అయితే మూడు వన్డేల సిరీస్?లో ఇరుజట్లు చెరో మ్యాచ్? నెగ్గాయి. ఇది ఇరుజట్లకు డూ ఆర్ డై మ్యాచ్. ఇందులో నెగ్గిన టీమ్? సిరీస్ విజేతగా నిలుస్తుంది.

# విజయం దిశగా టీమిండియా



విశాఖలో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా విజయం దిశగా సాగుతుంది. ప్రస్తుతం విజయానికి 49 పరుగులు దూరంలో ఉంది. రోహిత్‌శర్మ, జైస్వాల్‌లు రాణించడంతో ప్రస్తుతం భారత్ 222 పరుగులకు 1 వికెట్ కోల్పోయింది. క్రీజ్‌లో జైస్వాల్, విరాట్ కోహ్లీ ఉన్నారు. టీమిండియా–సౌతాఫ్రికా మధ్య వైజాగ్ వేదికగా మూడో వన్డే మ్యాచ్ కొనసాగుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 47.5 ఓవర్లు ఆడి 270 పరుగులకు ఆలౌటైంది. టీమిండియాకు 271 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలుత టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్.. సౌతాఫ్రికా(%×అఃౖ ఎం ాూ%)ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి ఓవర్‌లోనే ర్యాన్ రికెల్టన్(0)ను ఔట్ చేసిన అర్ష్‌దీప్ టీమిండియాకు శుభారంభాన్ని అందించాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ క్వింటన్ డికాక్(106) అద్భుత సెంచరీతో సౌతాఫ్రికా భారీ స్కోరుగా దిశగా పయనించింది. మరో ఎండ్‌లో సఫారీ సేన కెప్టెన్ టెంబా బవుమా(48) తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ.. డికాక్‌తో కలిసి 100 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ పార్ట్‌నర్‌షిప్‌ను జడేజా బ్రేక్ చేశాడు. అనంతరం వచ్చిన బ్రీట్జ్కే(24) క్రీజులో ఉన్న కాసేపు సిక్సులతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మార్క్‌రమ్(1) తీవ్రంగా నిరాశపర్చాడు. బ్రెవిస్(29), యాన్సెన్(17) పర్వాలేదనిపించారు. ఆఖర్‌లో వచ్చిన కేశవ్ మహరాజ్(20) మెరుపు ఇన్నింగ్స్ ఆడి కీలక పరుగులు రాబట్టాడు. బోష్(9), లుంగి ఎంగిడి(1), బార్ట్‌మన్(3) విఫలమయ్యారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ కృష్ణ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. అర్ష్‌దీప్ సింగ్, జడేజా తలో వికెట్ తీసుకున్నారు.

భారత్‌తో జరుగుతున్న మూడో వన్డేలో దక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్ (106) అద్భుత శతకంతో కదం తొక్కాడు. అయితే, కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టిన భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ (3/44) సఫారీల దూకుడుకు బ్రేకులు వేశాడు. విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ కేఎల్ రాహుల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ రియాన్ రికిల్టన్ (0) డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ టెంబా బవుమా (48)తో కలిసి డికాక్ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. బవుమా నిలకడగా ఆడగా, డికాక్ తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో శతకం పూర్తి చేసుకున్నాడు. భారీ స్కోరు దిశగా వెళ్తున్న దక్షిణాఫ్రికాను ప్రసిద్ధ్ కృష్ణ దెబ్బతీశాడు. దూకుడుగా ఆడుతున్న మాథ్యూ బ్రీట్జ్కే (24), ఐడెన్ మార్‌క్రమ్ (1)లను స్వల్ప వ్యవధిలో ఔట్ చేశాడు. ఆ తర్వాత సెంచరీ హీరో డికాక్‌ను కూడా పెవిలియన్‌కు పంపించి భారత్‌కు ఊరటనిచ్చాడు. అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసుకున్నారు.




# ‘మన శంకరవర ప్రసాద్’ నుంచి మరో సాంగ్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘మన శంకరవర ప్రసాద్’ నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా నుంచి రెండో పాటను విడుదల చేసేందుకు చిత్ర బృందం తేదీని ఖరారు చేసింది. ‘శశిరేఖ’ పేరుతో రానున్న ఈ పాటను ఈ నెల 8న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పాటకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన ప్రోమోను కూడా అభిమానులతో పంచుకుంది.

ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట ‘మీసాల పిల్ల’ యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఆ పాట విజయంతో ఫ్యాన్స్ ఉత్సాహంగా ఉండగా, ఇప్పుడు రెండో పాట అప్‌డేట్ వారిలో మరింత జోష్ నింపింది.

ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మెగాస్టార్‌తో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


# అల్లు అర్జున్‌తో ఆ క్షణాలు.. స్పెషల్ పోస్ట్‌తో ఆకట్టుకున్న శ్రీలీల



యంగ్ సెన్సేషన్ శ్రీలీల, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం ‘పుష్ప 2: ది రూల్’లోని ‘కిస్సిక్’ సాంగ్ విడుదలై ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా శ్రీలీల సోషల్ మీడియా వేదికగా కొన్ని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. సినిమా షూటింగ్ సమయంలోని మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పాటకు సంబంధించిన షూటింగ్ సెట్‌లోని ఫొటోలు, వీడియోలను శ్రీలీల తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. వీటిలో కొన్నింటిలో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కూడా ఉన్నారు. “కిస్సిక్ పాటకు ఏడాది ఒగ్రేట్‌ఫుల్” అంటూ ఆమె క్యాప్షన్ ఇచ్చారు. ఈ పోస్ట్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. 2024లో విడుదలైన ‘పుష్ప 2: ది రూల్’, ‘పుష్ప: ది రైజ్’ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించి, ప్రపంచవ్యాప్తంగా రూ. 1800 కోట్లకు పైగా వసూలు చేసింది. 2024లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా, తెలుగులో రెండో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా పలు రికార్డులను నెలకొల్పింది. ఇక, శ్రీలీల కెరీర్ విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకురాలు సుధ కొంగర దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘పరశక్తి’ అనే పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో హీరోగా శివకార్తికేయన్ నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తి కాగా, తన పాత్రకు శ్రీలీల డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. ‘కిస్’ చిత్రంతో అరంగేట్రం చేసిన ఆమె, ‘ధమాకా’, ‘భగవంత్ కేసరి’, ‘గుంటూరు కారం’ వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.




# కష్టపడితే మంచి స్థానం: భాగ్యశ్రీ బోర్సే



యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తన వ్యక్తిగత విశ్వాసాలు, దైవచింతనకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. చిన్నతనంలో తనకు ఏదైనా కష్టం వస్తే దేవుడినే తన తండ్రిగా భావించి ఆయనతో పోట్లాడేదాన్నని, కానీ ఇప్పుడు ఆ దేవుడి నిర్ణయాలనే పూర్తిగా విశ్వసిస్తున్నానని తెలిపారు. శుక్రవారం నాడు ఓ ఆలయంలో ప్రశాంతంగా ఉన్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

“నాకు గుర్తుంది.. చిన్నప్పుడు జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా నేను చేసే మొదటి పని దేవుడితో గొడవపడటమే. ఆయనే నా తండ్రి అన్నట్లు ప్రతీసారి ప్రశ్నించేదాన్ని. కానీ ఇప్పుడు నేను ఓ దశకు చేరుకున్నాను. నాకేది మంచిదో ఆయనకు కచ్చితంగా తెలుసని ఇప్పుడు నేను నమ్ముతున్నాను” అని తన పోస్టులో ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె కెరీర్ పరంగా మంచి విజయాలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల భాగ్యశ్రీ నటించిన ‘కాంత’, ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన పీరియడ్ డ్రామా ‘కాంత’లో ఆమె పోషించిన కుమారి పాత్రకు విశేషమైన స్పందన లభించింది. ఈ సినిమా విజయంపై ఆమె మాట్లాడుతూ, కష్టపడితే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. నటుడు రానా దగ్గుబాటిని తన గురువుగా అభివర్ణిస్తూ, “మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నిజమైన స్నేహితుడు, మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో మీరు నా గురువుగా ఉండటం నా అదృష్టం. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు” అని తెలిపారు. ఇక తన సహనటుడు దుల్కర్ సల్మాన్‌ను ప్రశంసిస్తూ, “ప్రియమైన దుల్కర్, మీరు నిజమైన ‘నడిప్పు చక్రవర్తి’. మీ పక్కన నటించడం గొప్ప అనుభూతి.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem, VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**